


మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 118 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 18-09-2024







## కొంపలేం మునిగిపోవు.. 'బుల్డోజర్ న్యాయం'..

# ఆపండి!

సుప్రీం కోర్టు

### అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడి

- దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణ
- జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని బెంచ్ వాదనలు వినింది
- వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది
- ఈ ప్రాక్టీస్‌ను హీరోయిజంగా చూపే యత్నం చేయవద్దని హెచ్చరించింది
- తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టొద్దు
- ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని వెల్లడి
- నీటి వనరుల ఆక్రమణల తొలగింపు విషయంలో మాత్రం తమ ఆదేశాలు వర్తించవు



ఇప్పటికిప్పుడు 'బుల్డోజర్ న్యాయం' చేయడంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించే విషయంలో బాధితులకు ఉపశమనం ఇవ్వడం, దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని బెంచ్ వాదనలు వినింది. అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలను అక్టో బర్ 1వ తేదీ వరకు నిలిపివేయాలని పేర్కొంది. మరోవైపు వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. "వచ్చే

> 'బుల్డోజర్ న్యాయం'ను తక్షణమే ఆపాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

విచారణ తేదీ వరకు మీ చర్యలను ఆపమని మేం కోరినంత మాత్రాన కొంపలేం మునిగిపోవు" అని జస్టిస్ బి.ఆర్.గవాయ్, కె.వి.విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. ఈ నెలలో ఇప్పటికే రెండు సార్లు వివిధ రాష్ట్రాలు చేపట్టిన 'బుల్డోజర్ చర్యల'పై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ప్రాక్టీస్‌ను హీరోయిజంగా చూపే యత్నం చేయవద్దని హెచ్చరించింది. తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టొద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని వెల్లడించింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హరియాణల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసీలు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ రాష్ట్రాల్లో చాలా చోట్ల భాజపా అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపు విషయంలో మాత్రం తమ ఆదేశాలు వర్తించవని తేల్చిచెప్పింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, సీయూ సింగ్ వాదనలు వినిపించారు. ఇప్పటికే సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈ తరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన పిటిషనర్‌గా జామత్ ఉలేమా హింద్ వ్యవహరిస్తోంది. కూల్చివేతలకు ముందు కనీసం 40-60 రోజుల ముందుగా నోటీసులు జారీ చేయాలని, చట్ట వ్యతిరేక కూల్చివేతలకు సదరు అధికారులను బాధ్యులను చేయాలని ఆ సంస్థ సుప్రీంకు నివేదించింది. యూపీ ప్రభుత్వం పక్షాన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.



రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు

## ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తా..!

- గడిచిన పదేళ్ల నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయింది
- తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలి
- కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు..
- పనిచేసే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి స్పష్టం
- ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు..
- లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలి
- హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదు..
- హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

గడిచిన పదేళ్ల నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ



## జగన్.. తిరుమల శ్రీవారితో

# పెట్టుకోవద్దు

### ఫేక్ జగన్.. నువ్వు మారవు.. నీ ఫేక్ మూకలు అస్సలు మారరు

- ఫేక్ చేసీచేసి 151 నుంచి 11 సీట్లకు వచ్చావు..
- శ్రీవారితో పెట్టుకోవద్దు..
- ఏడు కొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు
- ఇదే తీరు కొనసాగిస్తే ఒక్క సీటూ లేకుండా పోతావ్ :
- మంత్రి నారా లోకేశ్

**అమరావతి :** తిరుమల శ్రీవారితో పెట్టుకోవద్దని వైకాపా అధ్యక్షుడు జగన్‌ను మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. విజయవాడలో మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకలు తిరుమలలో జరిగినట్టు ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "ఫేక్ జగన్.. నువ్వు మారవు.. నీ ఫేక్ మూకలు అస్సలు మారరు. ఫేక్ చేసీచేసి 151 నుంచి 11 సీట్లకు వచ్చావు. మంత్రి సంధ్యారాణి ఇంట్లో జరిగిన బర్త్‌డే వేడుకలు తిరుమలలో జరిగినట్లు ఫేక్ ప్రచారం చేస్తున్నావు. శ్రీవారితో పెట్టుకోవద్దు.. ఏడు కొండలపై నీ విష రాజకీయాలు వాడొద్దు. ఇదే తీరు కొనసాగిస్తే ఒక్క సీటూ లేకుండా పోతావ్" అని లోకేశ్ హితవు పలికారు.


# అతలాకుతలం..!!

### తుపాను బీభత్సం.. మయన్మార్‌లో 226 మంది మృతి

- భారీ వర్షాలతో మయన్మార్ అతలాకుతలమైంది
- యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి
- పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి..
- మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడి
- లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారు..
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐరాస వెల్లడి..
- మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు

2వ పేజీలో

భారీ వర్షాలతో మయన్మార్ అతలాకుతలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐరాస తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్



ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐరాస తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. ఈ క్రమంలోనే తమ దేశాన్ని ఆదుకోవాలని

## కుట్రలు ఎక్కువ రోజులు...

# దాగవు..!!

### వరుస రైలు ప్రమాదాలపై హోం మంత్రి అమిత్ షా

> రైలు ప్రమాదాల వెనుక కుట్రలు ఉంటే వాటిని ఛేదిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రభుత్వం రైల్వే భద్రతకు అత్యధిక ప్రధాన్యం ఇస్తోందన్నారు.

- రైలు ప్రమాదాల వెనుక కుట్రలు ఉంటే వాటిని ఛేదిస్తాం
- రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు
- రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించాం
- రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం
- ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం
- మోదీ ప్రభుత్వ హయాంలో రైల్వే నెట్‌వర్క్ గణనీయంగా విస్తరించింది
- ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20 బోగీలు పట్టాలు తప్పాయి
- ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది

2లో



దేశంలో వరుసగా జరుగుతున్న రైలు ప్రమాదాల వెనక ఏదైనా కుతంత్రాలు దాగి ఉంటే వెలికి తీస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. కుట్రలు ఎక్కువ రోజులు దాగి ఉండవని వ్యాఖ్యానించారు. 1.10 లక్షల కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్ పరిరక్షణకు ప్రభుత్వం అతి త్వరలోనే కీలక చర్యలు తీసుకొంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పనితీరును ఆయన వివరిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వే భద్రతపై ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఈ అంశంపై తాను చర్చించానని అమిత్‌షా పేర్కొన్నారు. "రైల్వే ప్రమాదాల విషయానికి వస్తే వాటి మూలకారణాలపై దర్యాప్తు చేస్తాం. కారణం ఏదైనా.. ప్రభుత్వం వీటిపై దృష్టి పెడుతుంది. ఇది కుట్ర అయితే.. ఎక్కువ కాలం కొనసాగదు. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాం. ఇటీవల ఘటనలను దృష్టిలో పెట్టుకొని బలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొంటున్నాం. మోదీ ప్రభుత్వం వచ్చిన

పల్లె సాక్షి



## రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు...

# ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తా...

**(మొదటిపేజి తరువాయి)** పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్? సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో తాను ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తానే



ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు.

## కుట్రలు ఎక్కువ రోజులు దాగవు..!

**(మొదటిపేజి తరువాయి)** 100 రోజుల్లో 38 రైలు ప్రమాదాలు జరిగాయంటూ కాంగ్రెస్ చేసిన ఆరోపణలను అమిత్‌షా కొట్టి పారేశారు. అవి మొత్తం చిన్న ఘటనలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో రైల్వే నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ప్రజలు గుర్తించారన్నారు. ఈ 100 రోజుల్లోనే ఎనిమిది కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోద ముద్రవేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో దాదాపు 4.42 కోట్ల మానవ పనిదినాల ఉపాధి లభిస్తుందని కేంద్ర హోం మంత్రి వెల్లడించారు. ఇటీవల కొందరు దుండగులు పట్టాలపై ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి రైలు ప్రమాదాలు జరిగేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గత ఏడాది జూన్ నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారత రైల్వే కొన్నాళ్ల క్రితం నివేదికలో వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో 3 ఘటనలను గుర్తించారు. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్, తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈ కుట్రపూరిత యత్నాలు బయటపడ్డాయి. ఆగస్టులో కాన్పూర్ సమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ 20 బోగీలు పట్టాలు తప్పాయి. ట్రాక్‌పై ఉంచిన ఓ వస్తువు కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంపై అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత కాన్పూర్, రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ తరహా ఘటనలు వెలుగుచూశాయి.

## అతలాకుతలం..!!

**(మొదటిపేజి తరువాయి)** అక్కడి సైనిక పాలక వర్గం జుంటా విదే శీ సాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తోం ది. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్‌ల లోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మందిని బలితీసుకుంది.

## మద్యం విధానంపై నివేదికలు తెప్పించుకున్నాం

**మంత్రివర్గ ఉపసంఘం**

**మద్యం విధానంపై క్షేత్రస్థాయిలో సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నామని, క్యాబినెట్‌లో తమ నివేదికలను సమర్పిస్తామని మంత్రులు తెలిపారు.**



**అమరావతి:** మద్యం విధానంపై క్షేత్రస్థాయిలో వివిధ సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నామని, క్యాబినెట్‌లో తమ నివేదికలను సమర్పిస్తామని మంత్రులు తెలిపారు. ఏపీలో నూతన మద్యం విధానంపై సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. "గత పాలకులు జే బ్రాండ్ మద్యం తీసుకువచ్చారు. మద్యపానం నిషేధమని మాయమాటలు చెప్పి సొంత బ్రాండ్లు ప్రవేశపెట్టారు. మల్టీ నేషనల్ బ్రాండ్లు రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదాయం పాలకుల జేబుల్లోకి వెళ్లింది. అర్హత లేని వ్యక్తిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాసిరకం బ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయింది. గతంలో ఎక్సైజ్ పాలసీని జేబులు నింపుకోవడానికే వాడుకున్నారు. భవిష్యత్తులో వచ్చే ఆదాయంపై కూడా అప్పులు తెచ్చారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. ఆడబిడ్డల పుస్తెలతాళ్లు తెగడంతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్‌విధానం రావాలి"అని అన్నారు.

## రెయిన్ అలర్ట్.. ఆ ప్రాంతాల్లో వర్షాలు..

**అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. సగటు సముద్ర మట్టం వద్దగల రుతుపవన ద్రోణి ఇప్పుడు డెహ్రాడూన్, ఒరై, మీదుగా వాయుగుండము కేంద్రం గుండా, ఇప్పుడు ఈశాన్య ఛత్తీస్‌గఢ్, దానిని ఆనుకుని ఉన్న జార?ండ్, గోపాల్‌పూర్‌లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి ఆగ్నేయ దిశగా కొనసాగుతుంది.**

తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే.. ఏపీలో ఇప్పుడిప్పుడే వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ఈ తరుణంలో భారత



వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక ప్రకటనచేసింది.. రానున్న మూడు రోజులకు సంబంధించి వాతావరణ బులెటిన్ ను విడుదల చేసింది.. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే.. ఏపీలో ఇప్పుడిప్పుడే వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ఈ తరుణంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక ప్రకటనచేసింది.. రానున్న మూడు రోజులకు సంబంధించి వాతావరణ బులెటిన్ ను విడుదల చేసింది.. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. సగటు సముద్ర మట్టం వద్దగల రుతుపవన ద్రోణి ఇప్పుడు డెహ్రాడూన్, ఒరై, మీదుగా వాయుగుండము కేంద్రం గుండా, ఇప్పుడు ఈశాన్య ఛత్తీస్‌గఢ్, దానిని ఆనుకుని ఉన్న జార?ండ్, గోపాల్‌పూర్‌లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి ఆగ్నేయ దిశగా కొనసాగుతుంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. సగటు సముద్ర మట్టం వద్దగల రుతుపవన ద్రోణి ఇప్పుడు డెహ్రాడూన్, ఒరై, మీదుగా వాయుగుండము కేంద్రం గుండా, ఇప్పుడు ఈశాన్య ఛత్తీస్‌గఢ్, దానిని ఆనుకుని ఉన్న జార?ండ్, గోపాల్‌పూర్‌లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి ఆగ్నేయ దిశగా కొనసాగుతుంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో నైఋతి/వాయవ్య దిశగా గాలులు వీస్తున్నాయి.. వీటి ప్రభావంతో ఏపీలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు చూడండి.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో నైఋతి/వాయవ్య దిశగా గాలులు వీస్తున్నాయి.. వీటి ప్రభావంతో ఏపీలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు చూడండి.. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం :- మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం :- మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ - రాయలసీమ :- మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. అని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ - రాయలసీమ :-** మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము ఒకటి లేక రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. అని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

## గణపతి పూజనూ తప్పు పడుతున్నారు: విపక్షాలపై మోదీ తీవ్ర స్పందన

**సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసానికి వెళ్లి గణపతి పూజలో పాల్గొనడంపై వచ్చిన విమర్శలను తాజాగా ప్రధాని మోదీ తిప్పికొట్టారు.**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇది రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. విపక్షాలు చేస్తోన్న వ్యాఖ్యలపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని విభజించేవారు గణపతి పూజను అంగీకరించలేకపోతున్నారని ఆక్షేపించారు. ఒడిశాలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. 'గణేశ్ ఉత్సవం మనకు విశ్వాసానికి సంబంధించింది మాత్రమే కాదు. దేశ స్వాతంత్ర్య పోరాటం వేళ.. గణేశ్ పూజ ద్వారానే లోకమాన్య తిలక్ దేశ ప్రజలను ఐక్యం చేశారు. ఇప్పుడు కూడా ఆ పూజ ఉందంటే.. అన్నివర్గాల ప్రజలు పాల్గొంటారు. బ్రిటిషర్లు ఈ ఉత్సవాలను ఇష్టపడేవారు కాదు. కానీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. సమాజాన్ని విభజించాలని కోరుకునేవారు.. వీటితో ఇబ్బంది పడుతున్నారు. నేను గణేశ్ పూజలో భాగమయ్యే సరికి కాంగ్రెస్, ఆ పార్టీ వ్యవస్థ చిరాకు పడుతోంది. కర్ణాటకలో వినాయకుడి విగ్రహాన్ని జైల్లో



పెట్టారు. ఇలాంటి విద్వేషం దేశానికి ప్రమాదకరం" అని మోదీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే.. సీజేఐ ఇంటికి మోదీ వెళ్లడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఎవరైనా సరే.. వ్యవస్థలపై వదంతులు చెలరేగే పరిస్థితులను సృష్టించడం సరి కాదని ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ అన్నారు. ఇది తప్పుడు సంకేతం పంపిస్తుందన్న విషయాన్నైనా ఆయనకు ఎవరైనా చెప్పి ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. తిరుగుబాటు శివసేన, ఎన్సీపీ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించిన కేసుల విచారణ నుంచి సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తప్పుకోవాలని శివసేన(యూబీటీ) నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ రక్షకులను రాజకీయ నేతలు కలవడం ప్రజల్లో అనుమానాలను రేకెత్తిస్తోందని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క.. కర్ణాటకలోని బెంగళూరులో ఇటీవల ఓ వినాయకుడి విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో తరలించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ప్రధాని మోదీ సహా భాజపా నేతలు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో బెంగళూరు పోలీసులు వివరణ ఇచ్చారు. "కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఆందోళనకారులు నిరసనలకు యత్నించారు. ఆ సమయంలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని విగ్రహాన్ని వ్యాన్‌లో పెట్టాం. ఆ తర్వాత అధికారుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశాం" అని వెల్లడించిన సంగతి తెలిసిందే.

## సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా

**ఢిల్లీ సీఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఎల్జీ వీకే సక్సేనాకు అందజేశారు.**


**ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆయన.. తన రాజీనామా లేఖను అందజేశారు. ఆయనతో పాటు ఆప్ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ, ఇతర మంత్రులు సైతం ఉన్నారు. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించాక.. త్వరలోనే ఆతిశీ కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆతిశీ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎం పదవి ఉండదని, ఆమె సెప్టెంబర్ 26-27 తేదీల్లో జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని సమాచారం. ఆతిశీని తదుపరి సీఎంగా



ఎంపిక చేయడంపై మంత్రి గోపాల్ రాయ్ మాట్లాడారు. "పరీక్ష కాలంలో ఆతిశీకి ఈ బాధ్యతలు అప్పగించాం. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు. అలాంటి ప్రయత్నాలను ఆప్ భగ్నం చేసింది" అన్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సీఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తిహాడ్ జైలు నుంచి విడుదలైన ఆయన సీఎం పదవికి రాజీనామా చేస్తానని ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా మంగళవారం తన రాజీనామాను ఎల్జీకి అందజేశారు. ఢిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు.

## మరింత క్లిష్టంగా మారిన.. పడవల తొలగింపు ప్రక్రియ

ప్రకాశం బ్యారేజీ దగ్గర ఆపరేషన్ అండర్ వాటర్ కంటిన్యూ అవుతోంది. నీళ్లలో నుంచి బోట్లను తొలగించేందుకు ఐదోరోజు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, పడవల తొలగింపు ప్రక్రియ అత్యంత క్లిష్టంగా మారింది. ఆపరేషన్ మొదలుపెట్టి ఐదు రోజులు అవుతున్నా.. ఇంచ్ కూడా కదపలేకపోతోంది రెస్క్యూ టీమ్. ప్లాన్A, ప్లాన్ B.. రెండూ ఫెయిల్ అయ్యాయ్. దాంతో, ప్లాన్Cతో



ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ప్లాన్ Cలో భాగంగా కాకినాడ నుంచి అబ్బులు టీమ్ ను తీసుకొచ్చి రంగంలోకి దించారు. బోట్లు తొలగించడంలో ఎక్స్‌పర్ట్ అయిన అబ్బులు.. పడవలను ఒడ్డుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతకుముందు ప్లాన్-Aలో భాగంగా 50 టన్నుల బరువు లేపే సామర్థ్యం ఉన్న రెండు భారీ క్రేన్లతో కలిపి లేపినా ఆ బోట్లు కదల్లేదు. దీంతో ప్లాన్ A ఫెయిల్ అయింది. ఆ తర్వాత ప్లాన్Bలో భాగంగా ఎయిర్ బెలూన్స్‌ని రంగంలోకి దించారు. అయితే మునిగిన బోట్లు చాలా బరువు ఉండడం, వాటర్ లెవెల్ తగ్గిపోవడంతో ప్లాన్-B కూడా ఫెయిల్ అయింది. ఇప్పుడు ప్లాన్-C సక్సెస్ అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## కోల్‌కతా ఘటన.. మహిళా లాయర్లకు అత్యాచార బెదిరింపులు: బెంగాల్ ప్రభుత్వం

**వైద్యురాలిపై హత్యాచారం కేసులో ప్రభుత్వం తరపున వాదిస్తున్న మహిళా న్యాయవాదులకు అత్యాచార బెదిరింపులు వస్తున్నాయని బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది.**

**కోల్‌కతా:** కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనపై మంగళవారం(నేడు) సుప్రీంకోర్టు మరోసారి విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో ఈ కేసు విషయంలో బెంగాల్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న మహిళా న్యాయవాదులకు అత్యాచార బెదిరింపులు వస్తున్నాయని ప్రభుత్వం తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు వెల్లడించారు. వారి భద్రత గురించి ఆందోళన వ్యక్తంచేశారు. "నా ఛాంబర్‌లో మహిళలకు అత్యాచార బెదిరింపులు వస్తున్నాయి. వారిపై యాసిడ్ పోస్తామని, అత్యాచారం చేస్తామని కొందరు సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెడుతున్నారు" అని సిబల్ న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ మహిళా న్యాయవాదుల భద్రతకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. హత్యాచారం కేసులో కోర్టు విచారణ ప్రత్యక్ష ప్రసారాన్ని నిలిపివేయాలని సిబల్ అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే లైవ్ స్ట్రీమింగ్‌ను నిలిపివేయడానికి బెంచ్ నిరాకరించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా విచారణను ప్రసారం చేస్తున్నట్లు పేర్కొంది. అనంతరం ఈ కేసుకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్‌ను సీబీఐ కోర్టుకు సమర్పించింది. దానిలో పేర్కొన్న విషయాలు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయని న్యాయస్థానం ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటివరకు గుర్తించిన వివరాలను బయటపెట్టడం వల్ల దర్యాప్తుపై ప్రభావం పడొచ్చని పేర్కొంది. వాస్తవాలను వెలికితీయడం దర్యాప్తు లక్ష్యమని వెల్లడించింది. ప్రిన్సిపల్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను అరెస్టు చేశారని, దర్యాప్తు పూర్తయ్యేవరకు వేచిచూద్దామని తెలిపింది.

## వివేకా కుమార్తె సునీత ఫిర్యాదు..

**సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు.. అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారని సీఎం దృష్టికి తెచ్చారు. కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ



చేయించాలని కోరారు. రాంసింగ్‌పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. సీఐడీ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తేవాలని కోరారు. సునీత విజ్ఞప్తిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తనకు అన్ని విషయాలు తెలుసని.. విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు.

## పాకిస్థాన్‌తో చర్చలు.. ఉగ్రవాదుల విడుదల.. వారిద్దరి లక్ష్యం అదే: అమిత్ షా

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. అగ్నివీర్ పథకంపై ఆయన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ఏ భాషలోనైనా అబద్ధాలు చెప్పగలరని వ్యంగ్యోక్తి విసిరారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల అనంతరం రాహుల్ గాంధీ, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లాలు ఉగ్రవాదులందరినీ విడుదల చేస్తారని, పాకిస్థాన్‌తో చర్చలు జరపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోపణలు చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లోహారులో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ఈమేరకు ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లో 'ఆర్టికల్ 370'ని రద్దు మంచిదా? కాదా? అనేది రాహుల్ గాంధీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా

# మాత్రల పంపిణీ

**ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి**







**పుట్టపర్తి :** ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియుస్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పరిధిలోని చిన్నంపల్లి జడ్పీ హైస్కూల్ నందుజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి, పాఠశాల హెచ్ఎం ప్రభావతి, మెడికల్ ఆఫీసర్ కులాయపు నాయక్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్ బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని తెలిపారు బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు 1 నుండి 19 వయస్సు కలిగిన సుమారు 3,81,000 మంది ఉన్నారు వారందరికీ ఈరోజు అన్ని శాఖల సమన్యంతో 96.98 శాతంఅల్ బెండజాల్ మాత్రలు వేయడం జరిగిందని పేర్కొన్నారు మిగిలిన వారికి సెప్టెంబర్ నెల 20వ తేదీన డి వార్మింగ్ మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ మాత్రలను, రెండేళ్ల లోపు పిల్లలకు అర టాబ్లెట్, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి టాబ్లెట్ ను, ఏదేని ఆహారం స్వీకరించిన తర్వాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావర్కరులు, ఎఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. మాత్రలను సప్పరించాలని తెలిపారు. అనంతం చేతులు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెమో ద్వారా విద్యార్థులు తిలకించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూఅల్ బెండజాల్ మాత్రల పంపిణీతో పాటు ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుగుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం వంటి ఆరోగ్య అలవాట్ల గురించి పిల్లలందరికీ తప్పని సరిగా తెలుసుకోవాలని తెలిపారు, విటమిన్ ఏ, బి ,సి ,డి, ఈ, గురించి విద్యార్థులకువివరించారు,ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, విద్యార్థులకు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భారతదేశ ప్రధాని నరేంద్ర దాస్ మోదీ గారి

# జన్మదిన వేడుక

**అమడగూరు** మండల కేంద్రంలోనీ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆవరణంలో భారత దేశ ప్రధాని ఐన నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం కార్యక్ర మంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షు లు ఇందుకూరి సురేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమడగూరు బ్యాంకు సర్కిల్ నందు కేక్ కటింగ్ చేసి ప్రజలకు పంచడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఆర్గానిక్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు . నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు గురించి ప్రజలుకు వివరించారు ఈ కార్యక్రమంలో ఐ రాము, సుబ్బిరెడ్డి, గంగులప్ప, తిప్పన్న, వెంకట నారాయణ, పురుషోత్తం, విశ్వాహిం దూ పరిషత్ మండల అధ్యక్షులు సుబ్ర హ్మణ్యం, బీజేపీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు



# అక్రమ మద్యం పట్టువేత

**అమడగూరు :** మండల పరిధిలోని వెంకటనారాయణ పల్లి క్రాస్ వద్ద పోలీసు సిబ్బంది మెరుగు దాడిలో అక్రమ మద్యం పట్టువేత రాజశ్రీ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మేడం గారి ఆదేశాల మేరకు, రాజశ్రీ మహిళా డి యస్ పి , ఐ/సి గారి ఆదేశాల మేరకు ఉత్తర్వుల మేరకు సిఐ నల్లమడ గారి సమాచారము మేరకు ఆమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ. ఏ. వెంకటనారాయణ మరియు స్టేషన్ సిబ్బంది హెడ్-కానిస్టేబుల్ పి. సూర్య నారాయణ, కానిస్టేబుళ్లు బీ విజయ్ కుమార్ మరియు యం. జాబివుళ్ళ ల తనిఖిలో కర్ణాటక రాష్ట్రము నుండి అక్రమంగా మద్యాన్ని ఆంధ్రా కు తరలించి ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తున్న షేక్ బాబావలి, వయస్సు 51 సంవత్సరాలు, తండ్రి షేక్ హుస్సేన్ సాహెబ్, డోర్ నెంబర్: 10-1098-435, ఉమర్ మసీద్ ఏరియా, నిజాంవలి కాలనీ, కదిరి పట్టణం ను ఆమడగూరు మండలం, వెంకటనారాయణపల్లి క్రాస్ దగ్గరలో అరెస్టు చేసి అతని వద్ద నుండి 192 టెట్రా పాకెట్ల 90 యంఎల్ హేవార్డ్స్ చీర్స్ విస్కీ, 96 టెట్రా పాకెట్ల 180 యం ఎల్ ఓల్డ్ అడ్మిరల్ వి యస్ బ్రాందీ కర్నాటక టెట్రా పాకెట్స్, మరియు 9-1000 యం ఎల్ ఓల్డ్ అగ్నిరల్ వి యస్ ఓ పి బ్రాందీ మరియు బజాజ్ కంపెనీ కి చెందిన ఆటొ ని నెంబర్: %ూా% 39 వి సి 6429 ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు రిమాండ్ నిమిత్తం కదిరి కోర్ట్ కి పంపడమైనది.



స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో...

# విజయవంతం చేద్దాం

**ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందిద్దాం**

**ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో గల ప్రభుత్వ వసతి గృహాలను పరిశుభ్రం చేయండి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**కొత్తచెరువు :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరిభాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా













కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు స్వచ్ఛత హి సేవ ర్యాలినీ జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్. టీఎస్ చేతన్ స్వచ్ఛత ప్రతిజ్ఞ తరువాత ర్యాలీ ప్రారంభం కొత్తచెరువు పంచాయతీ కార్యాలయం నుండి శ్రీకృష్ణదేవ రాయల విగ్రహం వరకుసాగిన ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలల కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన మానవహారం లో పాల్గొని ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలను అన్ని మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో నిర్వహించాలని అధికారు లందరూ సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ప్రధానమని వీరి ద్వారా మార్పుమొదలవుతుందన్నారు. నేటి నుంచి 'స్వచ్ఛత హీ సేవ' అక్టోబరు 2 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు 18, 19 తేదీల్లో గ్రామాల్లో రోడ్లను శుభ్రం చేయడం, చెత్త కుప్పలు తొలగించడం, మురికి నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవడం, ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్ర మాల నిర్వహణ. 20వ తేదీ ప్రతి ఇంటి వద్ద తడి మరియు పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రులకు అంద జేసేవిధంగా అవగాహన కల్పించడం, సేకరిం చిన తడి చెత్త





ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయడం. 21,22వ తేదీల్లో వి.డబ్ల్యూ.ఎస్.సి. కమిటీ మెం బర్లచే ప్రజలకు తాగునీటి ప్రాముఖ్యతపై అవ గాహన కల్పించడం, మంచినీటి పైప్లైన్ లీకేజీ లను గుర్తించి అరికట్టడం, నీటి వనరుల వద్ద పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేసి పూలమొ క్కలు నాటే కార్యక్రమం. -23వ తేదీ ఎలిమెంటరీ, ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను సం దర్శించి విద్యార్థులకు పారిశుద్ధ్య, ఘన వ్యర్థ నిర్వహణపై అవగాహన కల్పించడం. 24, 25 తేదీల్లో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికీ ఒకసారి వాడిపారేసే ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం, ప్రతి దుకాణానికి ప్లాస్టిక్ నిషేధంపై నోటీసులు జారీ చేయడం, అతిక్రమించిన వారి వద్ద నుంచి గ్రామ మహిళా పోలీస్ ద్వారా జరిమానా విధిం చి వసూలు చేయడం. 26వ తేదీ గ్రామ సభ నిర్వహించి తీర్మానం చేసి ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధం చేలా చర్యలు తీసుకోవడం. 27వ తేదీ ప్రతి మురుగునీటి కాలువను శుభ్రం చేయడం మరియు సిల్టు తొలగించడం. - 28, 29 తేదీల్లో గ్రామాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన జరిగే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయడం, ఆ ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి మొక్కలను నాటించే కార్యక్రమం. -30వ తేదీ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పారిశుద్ధ్యంపై పోటీలు నిర్వహించి వారిచే గ్రామాల్లో మానవహారం, ర్యాలీ నిర్వహించడం. - అక్టోబర్ 1వ తేదీ శ్రమదాన కార్యక్రమం ద్వారా ముందుగా గుర్తించిన ప్రాంతాలను శు భ్రపరచి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం. 2వ తేదీ స్వచ్ఛ భారత్ దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం మరియు గ్రామ ప్రగతికి కృషి చేసిన వారిని గుర్తించి వారిని సత్కరించడం. ఆయా కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ శివకుమారి, మండల స్పెషల్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్, పీడి నరసయ్య, ఆర్డిఓ భాగ్యరేఖ, గ్రామ వార్డు సచివాలయ నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, కొత్తచెరువు సర్పంచ్ రాధా నాగరాజు, పంచాయతీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో బారెన్ సాహెబ్, డిటి స్వాతి, ఎంఈఓ జయచంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల ప్రారంభం వాయిదా

**ముఖ్యమంత్రితో ఎమ్మెల్యేల సమీక్ష నేపథ్యంలోనే వాయిదా**

**త్వరలోనే మరో తేదీని తెలియజేస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**




**అనంతపురం :** అనంతపురం నగరం లో బుధవారం జరగాల్సిన అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఈ మేరక ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాల యం ఒక ప్రకటన విడుదల చేసింది. కూటమి ఎమ్మెల్యేల వందరోజుల పనితీరు పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్టు తెలిపారు. ఇప్పటికే నగరంలో మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. పట్టణ ప్రాంతంలో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు. త్వరలోనే అన్న క్యాంటీన్ లను ప్రారంభించు తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు. ఈవిషయాన్ని కూటమి పార్టీల నాయకులు గమనించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి

# సేఫ్టీ ఆడిట్ తప్పక జరగాలి: సిఎస్

**అమరావతి :** రాష్ట్రంలో వివిధ ప్రమాదకర పరిశ్రమల్లో మూడు మాసాలకు ఒకసారి తప్పకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నిర్దిష్ట లక్ష్యాలను సాధించాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన ఐటిఇఅండ్సి, ఎన్ఆర్ఐ ఎంపర్మెంట్, టూరిజం అండ్ కల్చర్, సినిమాటోగ్రఫీ, పరిశ్రమలు,వాణిజ్యం,కార్మిక, ఫ్యాక్టరీలు తదితర విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా పరిశ్రమల శాఖకు సంబంధించి మాట్లాడుతూ ప్రమాదకర పరిశ్రమల్లో మూడు నెలలకు ఒకసారి సేఫ్టీ ఆడిట్ ను తప్పక నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన వివిధ పథకాలు, కార్యక్రమాలను పూర్తిగా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని సిఎస్ పేర్కొన్నారు. ఇంకా ఈసమావేశంలో పలు అంశాలపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పర్యాటక శాఖ ఇన్చార్జి ఎండి అభిషిక్త్ కిషోర్ పాల్గొన్నారు. అలాగే ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు.



ప్రతి మనిషికి ఉద్యోగమే...

# జీవిత ఆశయం

**ప్రముఖ దిగ్గజ కంపెనీల్లో అమరరాజా కంపెనీ ఒకటి**

**ఆ కంపెనీలో ఉద్యోగం పొందడం ఎంతో అదృష్టం : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**161 మందికి కాను 110 మందికి నియామక పత్రాలు అందజేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి :** ప్రతి మనిషికి ఉద్యోగమే జీవిత ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అమర రాజా కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్రపంచ దిగ్గజ కంపెనీల్లో అమర రాజా కంపెనీ ఒకటిగా నిలిచిందన్నారు. గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల ప్రతిభను వెలికితీసి వారికి కంపెనీ లో ఉద్యోగం కల్పించి ఉపాధి చూపు తున్న కంపెనీ యాజమాన్యానికి, ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈలాంటి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు మంచి ఉద్యోగాలు కల్పించడానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని ఈరోజు 161 మందికి కాను 110 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధి కలించాలనే ఉద్దేశ్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం లో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన చరిత్ర లేదన్నారు. వైసిపి అధినేత జగన్ కు నిరుద్యోగుల శాపం తగలడం వల్లే ప్రజలు శాశ్వతంగా ఇంటికి ఇప్పటికే పంపారని గుర్తు చేశారు. భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల హబ్ గా తయారవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు కలించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ లో మంచి వేతనం తో పాటు ఆయా కంపెనిలో పదోన్నతి పొంది కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు.పుట్టపర్తి నియోజవర్గం నుంచి జారీ గా తరలి వచ్చిన నిరుద్యోగులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఎంపికైన 110 మంది యువతీ యువకులకు అమర రాజా బ్యాటరీ కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, చిట్టి బాబు, ఎపిడి కంపెనీ ప్రతినిది చంద్రశేఖర్ లు ఇచ్చిన కంపెనీ నియామక పత్రాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,పుడా మాజీ చైర్మన్ సుధాకర్ నాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





పల్లె సాక్షి APTEL 2022 / 16169 pallesakshi2022@gmail.com
బుధవారం 18 సెప్టెంబర్, 2024

# విప్లవంలా "స్వచ్ఛత హి సేవ"

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం ఏర్పాటు.. టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్ లు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, అధికారులు, తదితరులు..**

**అనంతపురం :** "స్వచ్ఛత హి సేవ" కింద విప్లవంలా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ - 2024లో




భాగంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగ స్వామ్యంతో మంగళవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలుపెట్టారని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిరోజు ఒక కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగు తుందన్నారు. మన జిల్లా, పట్టణం, మండలం, గ్రామం, వీధి, మన ఇళ్లు, మన కార్యాలయం అన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలన్నారు. 2017వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈ సంవత్సరం స్వచ్ఛత హి సేవ పేరుతో మొదలుపెట్టామన్నారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించామని, ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారంలోనూ మార్పు రావాలన్నారు. స్వచ్ఛత హి సేవ కింద విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్డీఓ వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ పివిఎస్ఎన్ మూర్తి, అదనపు కమిషనర్ శ్రీహరి, డిఎస్డివో షఫీ, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, తహసీల్దార్ హరికుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఈకేవైసీ వేగంగా చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం,:** ఈపంట కార్యక్రమంలో భాగంగా రైతుల ఈకేవైసీ వేగంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశిం చారు.



మంగళవారం యాడికి మండలం నిట్టూరు గ్రామంలో ఈపంట కార్యక్రమంలో భాగంగా రైతుల ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఈకేవైసీ అథంటికేషన్ కార్యక్రమం గురించి మీకు సమాచారం ఉన్నదా లేదా అని జెసి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అందరూ తమ భూమి వివరాలు పంట వివరములు కరెక్టుగా ఉన్నవో లేదో పరిశీలించుకోవాలని, తర్వాతనే ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్



జి. రాజకుమారి పిలుపునిచ్చారు మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు బాధ్యతగా స్వీకరించాలన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతోపాటు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఇక్కడ చెత్త వెయ్యరాదన్న భావన అందరిలో కలిగేలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు, దుకాణాలు, రోడ్లపై చెత్త వేయడం, ఇళ్లలోని చెత్తను శుభ్రపరిచి కాలువల్లో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. రహదారులు, మురికి కాలువలు శుభ్రం చేసేందుకు పారిశుద్ధ్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని వాళ్ళ ఆరోగ్య రక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, ఎకో టూరిజం ప్రదేశా లు ఉన్నాయని... ప్రక్క రాష్ట్రాల నుంచి నంద్యాల జిల్లాకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం, ఆనందంగా కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని జిల్లా ప్రజలను కలెక్టర్ సూచించారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ప్రారంభం

**లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అందజేసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి**

**పుట్టపర్తి :** పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదలకోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్దిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఏవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి,











మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబుళపతి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, పుట్టపర్తి మున్సిపాలిటీ కమిషనర్ ప్రహ్లాద తిలకించారు. పిఎంఏవై గ్రామీణ్ పథకం క్రింద పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదవ వార్డ్ సంబంధించిన ఏ తులసి, ఐదవ వార్డుకు సంబంధించిన పల్లవి, 14 వార్డుకు సంబంధించిన సరస్వతి, 15 వార్డుకు సంబంధించిన శాంతమ్మ బాయ్, నాలుగో వార్డుకు సంబంధించిన సుగుణమ్మ, వినోద్ వార్డుకు సంబంధించిన పద్మావతి, నాగమణి, ఆరో వార్డుకు సంబంధించిన సుమ బాయ్, 11వ వార్డుకు సంబంధించిన ఎస్ అమీనాఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయగా, వారికి ఇళ్ల తాళాలను అందజేశారు. ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని ఇళ్లను పూర్తి చేసుకున్నందుకు లబ్దిదారులను కలెక్టర్, ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, మున్సిపాలిటీ, మెప్మా, టిడ్కో ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

### యువకిరణ్ రెడ్డి ను అభినందించిన...

# అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం :** ఇటీవల కోనసీమ జిల్లాలోని అమలాపురం లో నిర్వహించిన ఏపీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనంతపురం నుండి ప్రాతినిధ్యం వహించిన భీమిరెడ్డి యువకిరణ్ రెడ్డి రెండో స్థానంలో నిలిచి రెండు రజత పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారు యువకిరణ్ రెడ్డి ను అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయిలో పాల్గొని మరిన్ని విజయాలను సొంత చేసుకుని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

### పుట్టపర్తి లో ఘనంగా నిర్వహించిన...

# నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలు

**పుట్టపర్తి :** భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 74వ జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హనుమాన్ సర్కిల్ నందు కేక్ కటింగ్ చేసి ప్రజలకు పండ్లు పంచడం జరిగింది. పిదప హనుమాన్ దేవాలయం లో నరేంద్ర మోదీ గారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పేరు మీద అర్చనా చేయించడం జరిగింది. నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ నాయకులు పైపల్లి నరసింహులు, రవికుమార్ బిజెపి నాయకులు కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ రమణమూర్తి, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ తలమర్ల హరికృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు జిల్లా యస్ సి మోర్చా కార్యదర్శి గంగిశెట్టీ పట్టణ అధ్యక్షులు సోకె రామాంజనేయులు, నారాయణ నారాయణ స్వామి, సత్యమైయ బుక్కపట్నం అధ్యక్షులు చన్నప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా...

**బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా .**

**ఓడి చెరువు :** అధైర్యపడవద్దు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఓడిసి మండలం వేమారెడ్డిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు కుమారుడు మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడు మహేశ్ తండ్రి నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు ఇటీవలే మరణించడంతో భార్య శివమ్మను పరామర్శించి ఓదార్చారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. అక్కడి నుంచి ఈడిగ కృష్ణమూర్తి భార్య సరస్వతమ్మ మృతి చెందారు. ఆమె భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రోదిస్తున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జన సేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన కదిరి నూతన డిఎస్పి..

**పుట్టపర్తి :** కదిరి సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శివన్నారా యణ స్వామి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతంగా కలగకుండా చర్యలు చేపట్టాలని, అసాంఘిక కార్యకలాపాలుకు అడ్డుకట్టవేయాలని ఎస్పీ ఆదేశించారు.



# సృష్టికర్త విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనందదాయకం..

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర..**







**పుట్టపర్తి :**

సృష్టికర్త విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనందదాయకమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలు నందు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ సమాజంలో ఏ వర్గం ఏ వృత్తి నిర్వహించాలి, ఆ వృత్తి వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం కలుగుతుందో వేలాది సంవత్సరాల క్రితమే విశ్వకర్మ వాటిని ప్రజలకు తెలియజెప్పడం గొప్ప చరిత్ర అన్నారు. విశ్వకర్మ తన కళా ప్రదర్శనతో సర్వ దేవత మూర్తులను సృష్టించాడని, విశ్వకర్మ రూపొందించిన ఆకృతులను నేటికీ మన సమాజం ఉపయోగించడం గర్వకారణంగా ఉందన్నారు. సృష్టికర్త బ్రహ్మ అయితే విశ్వకర్మ సమాజాన్ని తయారు చేశారని, అలాంటి విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. అంతకుమునుపు విశ్వకర్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల, విశ్వబ్రాహ్మణుల ప్రతినిధులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధి దంకనాచారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధి మురళీ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులలో పలు రకాల చేతివృత్తులు తయారు చేసేవారు ఉన్నారని, వారికి బీసీ సంక్షేమ శాఖ ద్వారా వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణులలో చేతి వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి బ్యాంకు గ్యారంటీలో లేకుండా రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పుట్టపర్తి విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు గోపాలచారి, నాగభూషణాచారి, విశ్వరూప చారి, తదితరులు పాల్గొన్నారు. అంతకుమునుపు పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయం వద్ద విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

## యాడికి కాల్వకు కామ్రేడ్ "వీ.కే. ఆదినారాయణ రెడ్డి"కాలువ అనినామకరణం చేయాలి. సి.పిఐ.

**యాడికి, సెప్టెంబర్ 17 టుడేపల్లె సాక్షి,** యాడికి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గురించి దశాబ్దాల తరబడి అన్ని ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తున్నాం కానీ మా మండలానికి ఏ ఒక్క ప్రభుత్వంకుడా కాలేజీ గురించి పట్టించుకోవడం లేదు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతి పెద్ద మండలమైన కూడా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక అనేకమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు వేలకు వేలు ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు, విద్యార్థినులు వ్యవసాయ కూలీలుగా, చేనేత కార్మికులుగా, బేల్దారు కూలీలుగా పనిచేస్తున్నారు. ఇంకా అమ్మాయిల సంగతి చెప్పనవసరం లేదు మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుత్తి, తాడిపత్రికి వెళ్లాలంటే విద్యార్థినులకు చాలా ఇబ్బందులు పడిపోతున్నారు. తాడిపత్రి



నియోజకవర్గంలో భాగమైన పెద్దపప్పూరు లో కాలేజీ ఉన్నది మరి అదే నియోజకవర్గంలో జనాభాపరంగా పంచాయతీ పరంగా అన్ని విధాలుగా పెద్దదైన యాడికి మండలంలో కాలేజీ లేకపోవడం చాలా దారుణమైన విషయం కావున మా యాడికి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మరియు యాడికి మండలానికి ప్రధాన ఆయువు పట్టు అయినటువంటి యాడికి కాల్వకు కామ్రేడ్ "వీకే ఆదినారాయణ రెడ్డి" కాల్వగా నామకరణం చేసి యాడికి కాల్వకు శాశ్వత నీటి కేటాయింపులు చేయాలని జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఐ. సహాయ కార్యదర్శి రాముడు, బి. శివశంకర్ చేనేత సంఘం నాయకులు బండారు రాఘవేంద్ర, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను

# సన్మానించిన జాయింట్ కలెక్టర్

**యాడికి ,సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి,** యాడికి మండల కేంద్రంలోని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు, యాడికి మండల



అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డ్రైనేజీ కాలువలలో వ్యర్థాలు వేయకుండా చెత్తను చెత్త బండ్లలో మాత్రమే వేయాలని పారిశుద్ధ కార్మికులు లేకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడతారని కావున పారిశుద్ధ కార్మికులకు కించపరచకూడదని తెలిపారు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు జాయింట్ కలెక్టర్ పూలమాల ,శాలువాలతో సత్కరించినారు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సర్కిల్ గాంధీ విగ్రహం వరకు అధికారులు, స్కూల్ పిల్లలతో అవగాహన ర్యాలీ నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు గ్రామ ప్రజలు ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎంపిడిఓ మణిమంజరి



**మంత్రాలయం సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి :** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడివో మణిమంజరి పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రమైన మంత్రాలయం లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు , సర్పంచ్ భీమయ్య , వివిధ పార్టీ నాయకులతో కలిసి రాఘవేంద్ర కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత పై ప్రతిఒక్కరు కలిసికట్టుగా నడుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే సహించేది లేదు

### యస్ ఐ రమేష్ బాబు

**శ్రీ సత్య సాయి టుడే పల్లెసాక్షి సెప్టెంబర్ 17,** శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ లో ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు,ఈ సందర్భంగ




ఎన్టీఆర్ సర్కిల్ నుండి గీతానగర్ వరకు ద్విచక్రవాహనాలు, ఆటోలు,టాటా ఏస్ లు నిలబెట్టి ఉండడం గమనించారు,రేపటి నుండి వాహనదారులు ఎన్టిఆర్ సర్కిల్ పరిసరాలలో ఆటోలు, బైకులు,టాటాఏస్ లు ఎలా బడితే అలా ఆపి,ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని,వాహనదారులకు మొదటి హెచ్చరికగ భారీ ఫైన్ వేస్తామన్నారు,అదేలిధంగ గీతానగర్ లోని మాస్టర్ వీవర్ సిసి హరి ఇంటి పక్కన మందు బాబులు మద్యం సేవించి, గ్లాసులు,వాటర్ పాకెట్లు అక్కడే పడివేయడం గమనించారు, రేపటి నుండి మద్యం తాగుతు ఎవరైన గీతానగర్ లో కనిపించిన, మహిళలకు ఇబ్బందులకు గురి చేసిన తాట తీస్తా అని హెచ్చరిక జారీ చేసారు,ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జగన్ నాయక్,బ్రహ్మానందరెడ్డిలు పాల్గొన్నారు...

# దళిత మహిళపై దాడిలో అసలైన దోషులను శిక్షించాలి

### రిటైడ్.. ది రైట్ రెవ.దానియేలు ప్రేమ్ కుమార్,స్థానిక సంఘ కాపరి రెవ. ముత్తు మనోహర్ బాబు దళిత నాయకులు

**పెద్దకడబూరు,సెప్టెంబర్ 17 టుడే పల్లెసాక్షి** మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మపై దాడి ఘటనలో అసలైన నిందితులను అరెస్టు చేసి కఠినంగా



శిక్షించాలని సీఎస్ఐ దళిత మరియు ఆదివాసి సంస్థ డైరెక్టర్ సిఎస్ ఐ.రిటైడ్ రెవ.డానియల్ ప్రేమ్ కుమార్ మంగళవారం యెమ్మిగనూరు లో చికిత్స పొందుతున్న



దళిత గోవిందమ్మను పరామర్శించి అండగా మేము ఉన్నామంటూ ధైర్యం ఇచ్చారు. అనంతరం పెద్దకడబూరులో స్థానిక తహశీల్దార్ శ్రీనాథ్ ను,స్థానిక ఎస్ ఐ.నిరంజన్ రెడ్డి ను కలిసి కల్లుకుంట గ్రామానికి వెళ్లి మేము మా బిడ్డలకు ధైర్యం చెప్పేందుకు గ్రామాన్ని సందర్శిస్తామని వారికి తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్,స్థానిక ఎస్ ఐలతో మాట్లాడుతూ దళిత మహిళపై దాడికి ప్రోత్సహించిన నిందితులను వదిలి,రజక సామాజిక కుటుంబాలను మాత్రమే అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.దాడి సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేసి అసలైన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కల్లుకుంట గ్రామంలోని దళిత కుటుంబాలను కలిసి పరామర్శించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు,దళిత సంఘాల నాయకులు ఆరేకల్ దేవదాసు,లక్ష్మినారాయణ, ముక్కరన్న, అర్లప్ప,బొగ్గుల నరసన్న,మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ఈ కేవైసీ తప్పనిసరి

# నమోదు చేసుకోవాలి

**సి.బెళగల్ సెప్టెంబర్ 17(పల్లె సాక్షి)** సి.బెళగల్ మండలంలోని ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మంగళవారం మండల వ్యవసాయ అధికారి జీ



మల్లేష్ కుమార్ తెలిపారు. ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ ఈనెల 23వ తేదీ లోపల నమోదు చేసుకొని ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని లేనియెడల అనంతరం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అనర్హు లవుతారని అనంతరంఎనగండ్ల గ్రామంలోని ఈ పంట నమోదును మరియు ఈ కేవైసీని మండల అధికారి రైతులకు ఈ పంట నమోదు ఈ కేవైసీని నిర్ణీత గడువు లోపల పూర్తి చేసుకోవాలని ,రైతులుతమ గ్రామం పరిధిలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జి లకు సంప్రదించి ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీని పూర్తి చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు పంటల బీమా పంట నష్టపరిహారం మరియు తదితర పథకాలు అందుతాయని అన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపిఇఓలు ఈశ్వర్, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు...

### ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ

# జన్మదిన వేడుకలు

**హొళగుంద, సెప్టెంబర్ 17, పల్లె సాక్షి:** హొళగుంద మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న గుడి ఆవరణంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ





ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు ఏఎన్ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శరణ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. శరణ పాటిల్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ నెంబర్ చిదానంద, అనుపమ బిస్వాస్,సీనియర్ నాయకులు జక్కన్న చారి, మండల వైస్ ప్రెసిడెంట్ జాన్ టి వీరేష్, మండల ప్రధాన ప్రధాన కార్యదర్శులు మహేష్, ఉల్లి గన్న, జిల్లా కిసాన్ మోర్చా %శ్రీ% కార్యదర్శి రామలింగ, మల్లయ్య, వెంకటేష్, మండల యువ మోర్చా అధ్యక్షులు బసవ, ఎంకప్ప, దుర్గాప్ప రంగస్వామి బెనకప్ప, రామాంజనేయులు వెంకటరెడ్డి, బిజెపి కార్యకర్తలు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేగంగా సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

**హొళగుంద, సెప్టెంబర్ 17, పల్లె సాక్షి** హొళగుంద నుండి మార్లమడికి వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ



రోడ్డు గోతుల మయంగా మారడంతో వాహన చోదకులు, ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించడానికి నరకయాతన అనుభవించారు. రోడ్డు పనులు చకచకా సాగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డులో ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు రోడ్డు సమస్య పరిష్కారం కానుండడంతో ఉపశమనం కలగనుంది.

# శంకర్‌పల్లిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాలను ఎగురవేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్









**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 17: పల్లె సాక్షి:** శంకర్‌పల్లి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగరవేసి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిని గుర్తు చేస్తూ చెడుపై పోరాటం చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తు న్నామన్నారు. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగింది కానీ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలగలేదన్నారు. మాజీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనమైన మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహశీల్దార్ సురేందర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

### నీతి అయోగ్ యాస్పిరియేషన్ పథకం ద్వారా

# దివ్యాంగులకు పరికరాల పంపిణీ

**హొళగుంద, సెప్టెంబర్ 17, పల్లె సాక్షి** మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నీతి అయోగ్ యాస్పిరియేషన్ పథకం ద్వారా దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో మండల ప్రత్యేక అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వికలాంగులకు వారికి తగిన పరికరాలను కేంద్ర ప్రభుత్వం అందించడం గొప్ప విషయం అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి పరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మద్దికేర, చిప్పగిరి, హొళగుంద మండలాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన అన్నారు. అందులో భాగంగానే మండలంలోని అంగవైకల్యం కలిగిన 140 మందికి గుర్తించి అందులో 103 మంది వికలాంగులకు బ్యాటరీ త్రిచక్ర సైకిలు, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు తదితర 33 పరికరాలను వికలాంగులకు అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మండలానికి కావాల్సిన మౌళిక వసతులు ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబాసిణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ చలవాది రంగమ్మ, వైస్ ఎంపీపీ గాదెమ్మ, ఎంపీపీ తనయుడు ఈసా,శేషప్ప, ఎంపీటీసీ సభ్యులు కేంచప్ప,శివన్న, షేక్షావలి,టిడిపి నాయకులు పంపాపతి, దిడ్డి వెంకటేష్, దుర్గాప్రసాద్, వీరేష్,శేషప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత మంచాలమ్మ కు విశేష పూజలు..

## అమ్మ వారికి బంగారు హారాలతో విశేష అలంకరణ

**మంత్రాలయం సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి:-** తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ కు మంగళవారం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక విశిష్టమైన వారం కావడంతో అమ్మ వారి అర్చకులు నరేంద్ర స్వామి మంచాలమ్మకు వేకువ జామున నుండే విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పసుపు, కుంకుమ తో అభిషేకం చేపట్టారు. అనంతరం విశేష క్షీరాభిషేకం నిర్వహించారు.అమ్మ వారికి విశేష పుష్పాలతో, సువర్ణ హారాలతో ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు.అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ



సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ మన్ మూలరామ పూజ కార్యక్రమం పూర్తి చేసుకోని నేరుగా అమ్మవారి గర్భాలయం కు చేరుకొని విశేష పుష్పాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విశేష మహా మంగళ హారతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, వరధేంద్ర స్వామి,నరేంద్ర స్వామి,అమ్మవారి ఆలయ అధికారి కౌతాలప్ప స్వామి,పూజ నిర్వాహకులు రాఘవేంద్ర గౌడ్,ప్రాణేష్ గౌడ్, కిరణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## స్వచ్ఛత హి సేవ లో అందరూ భాగస్వామ్యం కావాలి

**నందవరం సెప్టెంబర్ 17 టుడే పల్లెసాక్షి** స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం అందరూ భాగస్వామ్యం కావాలని టిడిపి యువ నాయకులు, దేశాయ్ నెట్వర్క్ అదినేత గురురాజ్ రావు దేశాయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరంలోని యంపియుపి ఉర్దు పాఠశాల యందు ఏవో కృష్ణమూర్తి అధ్వ ర్యంలో అక్కడి ఉపాధ్యాయులు, సచివాలయం అదికారులు మరియు విద్యార్థులతో కలసి మానవహారాన్ని ఏర్పాటుచేసి స్వచ్ఛతాహి గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గురురాజ్ దేశాయ్ గారు మాట్లడుచూ ప్రతియొక్క విద్యార్థి ఇప్పటినుండే స్వచ్ఛతను అలవరచుకోవాలి, విద్యతోపాటు పరిసరాల పరిశుద్యతలను కూడ బాద్యతగా తీసుకుని మనం నివశించే పరిసరాలను మనగ్రామాన్ని పరిశుభ్యంగా ఉంచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అదికారులు, మాజీ సర్పంచు రామన్న గౌడ్, హెచ్ యం లక్ష్మీనారాయణ ఉపాద్యాయులు, తోట పాండు, కె శివ, డానియల్, పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివ, మరియు దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి మనందరి బాధ్యత

### మండల విస్తరణాధికారి సందీప్

**సి.బెళగల్ సెప్టెంబర్ 17(పల్లె సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛత యే సేవ కార్యక్రమాన్ని మండల విస్తరణాధికారి (ఈ ఓ ఆర్ డి) సందీప్ సచివాల సిబ్బంది తో కలిసి మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్లకార్డులతో ర్యాలీగా బయలు దేరి స్థానిక బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గ్రామాన్ని మనందరం కలిసి శుభ్రం చేసుకోవాలని, గ్రామాలు పచ్చదనంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17న మొదలై అక్టోబర్ రెండవ తారీకు వరకు ప్రతి గ్రామంలో స్వచ్ఛత యే సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదేవిధంగా గ్రామం అభివృద్ధి కొరకు తనవంతుగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ కార్యదర్శి నాగరాజు. సచివాల య సిబ్బంది ఉపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రత్యేకశిక్షణ

**సి.బెళగల్ సెప్టెంబర్ 17(పల్లె సాక్షి)** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం ఎం ఈఓ ఆదాం భాష పాల్గొన్నారు. విద్యార్థులకు అందించే రోజువారి భోజనాలు(వంటలు) గురించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తయారు చేసే విధానాల గురించి వీడియో రూపంలో క్షుణ్ణంగా వివరించారు. ఇందుకుగాను మండ లంలో ఆయా పాఠశాలల్లో పనిచేయుచున్న పదిమందివంట మనుషుల ను ఎంపిక చేసుకుని వంటల తయారీ విధానం పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 20 వరకు కొనసాగుతుందన్నారు. అలాగే కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు హెడ్ కు క్ గా పనిచేయుచున్న పద్మమ్మ చేత పులిహోర, సాంబార్ బాత్ వంట చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్క మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని తయారుచేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. అటులేనియెడల మధ్యాహ్న భోజన నిర్వాహకులపైచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ జ్యోతి, ఆయా గ్రామాల మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.







## రైతు సేవా కేంద్రంలోఈ. కే.వై.సీ కార్యక్రమాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**యాడికి ,సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి,** యాడికి మండలంలోని నిట్టూరు రైతు సేవ కేంద్రంలో ఈ పంటకు సంబంధించిన ఈ. కే. వై. సీ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పర్యవేక్షించడం జరిగింది. అన్ని రైతు సేవ కేంద్రాలలో ఖరీఫ్ పంట నమోదు పూర్తి అయిన రైతులు తప్పనిసరిగా ఈ.కే.వై. సీ చేసుకోవాలని సూచించారు, ఈ.కె.వై సీ.చేసుకుంటేనే అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉంటారు అని తెలియజేశారు,మీరు వేసిన పంటనే నమోదు చేస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, రెవేన్యూ ఇన్స్పెక్టర్ ఆనంద్ బాబు ఆచారి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి ఫయాజ్ మరియు నిట్టురు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## శివప్ప నగర్ లో సీసీ రోడ్లు డ్రైనేజీలను... పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

### సచివాలయాన్ని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లూరి వెంకటపతి రాజు

**కౌతాళం పల్లె సాక్షి న్యూస్ సెప్టెంబర్ 17** మండల కేంద్రంలో శివప్ప నగర్ వాసులు విజయకుమార్,శ్రీధర్, శ్రీనివాసులు మరియు కాలనీ ప్రజలు విన్నపం మేరకు రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాలు, త్రాగునీటి సమస్యలను మరియు అర్థంతరంగా నిలిచిపోయిన సచివాలయ నిర్మాణాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తతో కలిసి పరిశీలించిన తెలుగు రైతు జిల్లా కార్యదర్శి %ఽ% క్లస్టర్ 3 ఇంచార్జ్ అల్లూరి వెంకటపతి రాజు గారు వారికి కాలనీ ప్రజలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ లేక మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడి గుంతలుగా మరి నడవడానికి వీలు లేక బురద మయంగా మారిందని దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గత పాలకులకు మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న మా సమస్యని పరిష్కరించలేదని తెలియజేసి కాలనిలోని రోడ్లను,డ్రైనేజీలను మరియు అర్ధాంతరంగా నిలిచిపోయిన సచివాలయం నిర్మాణాన్ని చూపించి కాలనీ సమస్యల పైన అర్జీ ఇవ్వడం జరిగింది ఈ సమస్యలను పరిశీలించిన అల్లూరి వెంకటపతి రాజు గారు మీ కాలనీ సమస్యలన్నిటిని మా నాయకులకు మరియు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్.రాజనంద్ గారు,కురువ వీరేష్ గారు,రాజబాబు గారు,నరసప్ప సార్,గొట్టయ్య,సాయి,గురు తదితరులు పాల్గొన్నారు..





## 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛతహి పక్షోత్సవాలు

### పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**దొర్నిపాడు సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధిపరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టిన స్వచ్ఛతహికార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు ఈ




కార్యక్రమానికి మండల అధ్యక్షుడు గోపవరం అమర్నాథ్ రెడ్డి జడ్పిటిసి శకుంతల రెడ్డిలు హాజరయ్యారు మండల ప్రత్యేక అధికారి,పశువర్ధక శాఖ ఏడి నంద్యాల గోవింద నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త వేయకుండా పరిసరాలను పరిశు



భ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు అన్నారుమండల కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించారుఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వాములు కావాలని వారుపిలుపునిచ్చారు స్వచ్ఛ బాయ్ స్వచ్ఛత ,సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో గ్రామంలోని పురవీధుల గుండర్యాలీ నిర్వహించారు ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని ప్రభుత్వం అందించే చెత్తబుట్టలోనే వేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏపీఓ సోమశేఖర్ ఏపిఎం బాబు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ సీసీలు వివో ఏలుసచివాల సిబ్బంది కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న ఆర్ఎస్ పెండేకల్లు మండల స్థాయి క్రీడాకారులు ప్రారంభం

**తుగ్గలి సెప్టెంబర్ 17 ( టుడే పల్లె సాక్షి)** మండల పరిధిలోనే పెండేకల్ రైల్వే జంక్షన్ లోనే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈనెల 19వ తేదీ మండల స్థాయి క్రీడాకారుల పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ , ఫిజికల్ డైరెక్టర్ పాండు రంగరాజు అన్నారు. మంగళవారం పెండేకల్ జడ్పీ పాఠశాలలో క్రీడాకారుల ఎంపి కపై వ్యాయామ ఉపాధ్యాయులతో సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల క్రీడలు ఈ నెల 19వ తేది జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ఆర్ఎస్ పెండేకల్ క్రీడామైదానంలో ఉదయం 9 గంటలకు బాల బాలికలకు ఎంపిక పోటీలు నిర్వ హించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ క్రీడలకు మండలంలోని జిల్లాపరిషత్, గురు కుల, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల తో పాటు ప్రయివేట్ పాఠశాలలలో చదువుతున్న 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చు అని తెలిపారు. అండర్ 14 మరియు అండర్ 17 విభాగాలలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, యోగ, చెస్, షటిల్ బాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ క్రీడలనందు టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయి అని స్కూల్ గేమ్స్ మండల కోర్డినేటర్ ,పి.డి పాండురంగరాజుతెలిపారు. ముఖ్యంగా కబడ్డీ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు అండర్ 14 విభాగంలో బాలురు-51 కేజీలు, బాలికలు-48 కేజీలు మరియు అండర్ 17 విభాగంలో బాలురు-55 కేజీలు, బాలికలు-55 కేజీలు మించి ఉండరాదు అని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే పత్తికొండ నియోజకవర్గంస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారు అని తెలిపారు. మిగిలిన క్రీడలు ఫుట్బాల్, క్రికెట్, త్రోబాల్, సాఫ్టబాల్ వంటి క్రీడలు ఈ నెల (సెప్టెంబర్) చివరి వారం కర్నూల్ నందు నేరుగా జిల్లాస్థాయి సెలక్షన్ విధానంలో జరుగుతాయి అని తెలిపారు. అలాగే ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయమ ఉపాధ్యాయుల సంతకంతో కూడిన ధ్రువపత్రాలు తీసుకొనిరావాలి అని తెలిపారు. ఈ సమావేశంలో పత్తికొండ నియోజకవర్గం కోఆర్డినేటర్, వ్యాయామ ఉపాధ్యా యులు జిల్లా కార్యదర్శి చందు నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, హనుమన్న,ఆంజనేయులు,రంగస్వామి సలోమీ, జయలక్ష్మి, మహేశ్వరి, పాల్గొన్నారు.



## మంత్రాలయం లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**మంత్రాలయం సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి :** మండల కేంద్రమైన మంత్రాలయం లో విశ్వకర్మ జయ ంతి వేడుకలు మంగళవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగభద్ర నది ఒడ్డున గంగాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవమ్మ ఆలయం దగ్గర విశ్వకర్మ చిత్రపటాన్ని , కళాశాన్ని ఉంచి పూజలు చేసి ధ్వజారోహణ చేశారు. ఆలయం నుండి విశ్వకర్మ చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి మహిళలు కళాశాల మధ్య రాఘవేంద్రసర్కిల్ మీదుగా టిటిడి కళ్యాణమండపం వరకు ఊరేగింపు వెళ్ళి, అక్కడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించి , మంగళహారతి ఇచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వికేసి ప్రహల్లాదచార్ , రాఘవేంద్ర , గోపాలకృష్ణ , మురళి , సత్యనారాయణ పద్మనాభచార్ , దేవమ్మ గుడి అర్చకులు మౌనేష్ ఆచార్, మల్లికార్జున ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## వజ్రాల ను వెతుకుతుండడంతో... పొలాల్లో దెబ్బతింటున్న పంటలు

### కొత్తవారిని వజ్రాలు వెతికెందుకు రాకుండా చూడాలి : సర్పంచ్ ఓబులేష్

**తుగ్గలి సెప్టెంబర్ 17( టుడే పల్లె సాక్షి)** తుగ్గలి మండలం జొన్నగిరి లో ని పంట పొలాల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ప్రతిరోజు వజ్రాల ను వెతకడం వల్ల రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని జొన్నగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ ఓబులేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పాత్రికేయుల సమావేశంలో సర్పంచ్ ఓబులేష్ మాట్లాడుతూ జొన్నగిరి కి చెందిన ఒక వజ్రాల వ్యాపారి ఇతర ప్రాంతాల నుండి వజ్రాలు వెతికెందుకు వస్తున్న ప్రజలకు అన్ని వసతులు సమకూరుస్తున్నారని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రైతులు సాగుచేసిన వ్యవసాయ పంట పొలాల్లో వజ్రాలను వెతకడం వల్ల రైతులు పండించిన పంట నాశనమవుతుందని, తద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇతర ప్రాంతాల నుండి వజ్రాలను వెతికెందుకు కొత్త జనాలు రావడంతో కొంతమంది యువత చెడు మార్గంలో నడుస్తూ అనేక రోగాలు తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. అలాగే కొన్ని సమయాలలో దొంగతనాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. పొలాల్లో ఒంటరిగా మహిళలు ఉండాలన్న భయపడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. రాత్రిపూట



దేవాలయాలు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో కొంతమంది రాత్రి నిద్రపోవడంతో ఆ ప్రాంతమంతా ఆ పరిశుభ్రతకు గురి కావడంతో అక్కడ ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు అని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి వజ్రాలను వెతికెందుకు వచ్చిన వారికి స్థానిక పోలీసులు హెచ్చరిస్తున్నప్పటికీ పోలీసుల మాట కూడా లెక్కచేయకుండా కొత్త జనాలు వజ్రాలను వెతుకుతున్నారని ఆయన అన్నారు. వజ్రాలను వెతికెందుకు వస్తున్న ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలకు స్థానిక వజ్రాల వ్యాపారులు అన్ని వసతులను ఏర్పాటు చేస్తూ విజిటింగ్ కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. వజ్రాల వ్యాపారులపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే తమ గ్రామపంచాయతీలో లభ్యమైన వజ్రాలను కొనుగోలు చేసిన వజ్రాల వ్యాపారస్తుల నుండి గ్రామపంచాయతీకి పన్ను కట్టే విధంగా చూడాలని ఆయన జిల్లా కలెక్టర్ ఎస్పీ లను కోరారు

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# ఆకస్మికంగా తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ

### ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్. మౌర్య భరద్వాజ్ ...గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వెల్లడి ...ప్రతి అధికారి గ్రామాన్ని సందర్శించాలి

**పెద్దకడబూరు సెప్టెంబర్ 17 టుడే పల్లెసాక్షి** గ్రామీణ ప్రాంతాలలో ఏళ్ల తరబడి పరిష్కారంకాని ప్రజా సమస్యలను







అధికారులు వెంటనే వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ డివిజన్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు రికార్డులను, గదులను,పరిశీలించారు. అలాగే కార్యాలయం చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల తహశీల్దార్ శ్రీనాథ్ కి సూచించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల స్థాయిలో గల ఉన్న ప్రతి అధికారి మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాలలో ఉన్న పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామాలలో నెలకొన్న పారిశుద్ధ్యం పై అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం గతంలో కన్నా తక్కువ శాతంలో విద్యార్థులు ఉత్తీర్ణలైనరాని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులను ప్రతి ఒక్కరూ గుర్తించి ప్రతి ఉపాధ్యాయులు వారిని బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా ప్రతి ఉపాధ్యాయులు ప్రణాళికలను రూపొందించుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న హౌసింగ్ ఇల్లు నిర్మాణాలను పురోగతి పెంచేందుకు సంబంధిత హౌసింగ్ అధికారులను చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల తాహశిల్దార్ శ్రీనాథ్,ఎంపీడీవో జనార్ధన్,డిప్యూటీ భూ రీసర్వే తహశిల్దార్ మహేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. సాయికుమార్,పి ఆర్ ఏ ఈ మల్లయ్య,మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్,మండల విద్యాశాఖ అధికారి సువర్ణ సునియం,ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగవేణి,ఆర్ ఐ మహేష్,ఇరిగేషన్ ఏఈ మఠం రంగనాథ్,ఏఎస్ఓ వెంకటేశ్వర్లు,ఏపీవో ఖాదర్ బాషా,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 పల్లె సాక్షి** భారత ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా రక్త దాతలను అభినందించి సర్టిఫికె ట్లు అందజేశారు. దేశం కోసం జీవితాన్ని అంకితం చేసి వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన మహా నాయకుడు మోడీ గారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొని యాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూట మి పార్టీల నాయకులు, కార్య కర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






## ఓర్వకల్ ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ...

### ర్యాలీ ప్రారంభించిన ఈ.ఓ.ఆర్.డి సుబ్బరాయుడు...

### గ్రామాల పరిశుభ్రత మనందరి బాధ్యత.....

**ఓర్వకల్ సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి న్యూస్ :-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ఈ.ఓ.ఆర్.డి సుబ్బారాయుడు సచివాలయం నందు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. సచివాలయం దగ్గర నుంచి బస్టాండ్ మరియు మరి చెట్టు దగ్గర వరకు ప్లే కార్డ్స్ తో విద్యార్థులు సచివాల సి బ్బంది కలిసి ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుబ్బ రాయుడు మాట్లాడుతూ మన గ్రామాన్ని మనమందరు కలిసి శు భ్రంగా చేసుకోవాలి,గ్రామం పచ్చదనంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం ఈరోజు ప్రారంభమైన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం అక్టోబర్ 2 తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమం ఉంటుందన్నారు ముఖ్యంగా ప్రజలు ఇంటి చుట్టుపక్కల చెత్త వెయ్యకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు గ్రామ ప్రజలకుతెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు అదేవిధంగా విద్యార్థులు ప్రజలు ర్యాలీలో పాల్గొని ప్రమాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఏ.ఎన్.ఎం మహేశ్వరి, వెల్ఫేర్ అశోక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినోద్, డిజిటల్ అసిస్టెంట్ రమేష్, విలేజ్ సర్వర్ కీర్తన, మహిళా పోలీస్ జ్యోతి, ఆశ వర్కర్లు శోభ, అనురాధ, వరలక్ష్మి, కృష్ణవేణి, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.



### నన్నూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు

## కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలి

### కాంపౌండ్ వాల్ లేనందు వల్ల ఇబ్బంది పడుతున్న విద్యార్థులు...

### సి.పి.ఎం పార్టీ నాయకులు డిమాండ్....

**ఓర్వకల్ సెప్టెంబర్ 17 టుడే పల్లె సాక్షి** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని బైరెడ్డి కాలనీలో ప్రాథమిక పాఠశాలని మంగళవారం సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు ఎస్ మధుసూదన్ పార్టీ సభ్యుడు మాసుం భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల కంటే ముందు ఈ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని వంట రూమ్ ఏర్పాటు చేయాలని పగుళ్లు వచ్చిన పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టాలని కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని స్కూలు ను సందర్శించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆ సందర్భంగా వంట గది ఏర్పాటు మౌలిక వసతులు పాఠశాల బిల్డింగ్ లకు మరమ్మతులు చేయించారని ప్రధానమైనటువంటి కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు బోరువసతి ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులు పశువులు పురుగులు రావడం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడం జరిగిందని విమర్శించారు స్కూల్లో బోరు వసతి లేకపోవడంతో నీళ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు స్కూలుకు కాంపౌండ్ వాల్ శాంక్షన్ అయిందని ఎన్నికల ముందు చెప్పారని కానీ ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదని ఇప్పటికైనా తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి మంచినీటి బోర్ వేయాలని డిమాండ్ చేశారు.



## ఆల్బెండజల టాబ్లెట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్యులు

**తుగ్గలి సెప్టెంబర్ 17 ( టుడే పల్లె సాక్షి)** మండలంలోని తుగ్గలి, పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంగళవారము ఆల్బెండజోల్ టాబ్లెట్ల వేసే కార్యక్రమాన్ని వైద్య అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ హరిత డాక్టర్ ప్రతిమ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల కడుపులో ఉండే నూలి పురుగుల నివారణ కోసం కోసం చిన్నారులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అన్నపూర్ణ, పీహెచ్ ఎన్ లు లక్ష్మీదేవి, సరస్వతి, సూపర్వైజర్లు బండయ్య, వెంకటరామయ్య, నాగమ్మ కాంతమ్మ , హెల్త్ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంట పనులలో విద్యార్థులు...

### అట్లూరు పాఠశాలలో స్కూల్ లో మావేశం..

### ఉపాధ్యాయుల భోజన వసతులలో విద్యార్థులు

**అట్లూరు సెప్టెంబరు 17 పల్లె సాక్షి :** కడప జిల్లా అట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులకు అట్లూరు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు అట్లూరు ఉన్నత పాఠశాల వ్యాయామం ఉపాధ్యాయులు రమేష్ పాఠశాల సమీపంలో ఉన్న బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ భోజన ఏర్పాట్లల్లో పాఠశాల విద్యార్థులతో చేయించడంతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇదేమిటని ప్రశ్నిస్తున్నారు. గత శని, ఆది, సోమవారం వరుసగా మూడు రోజులు విద్యార్థులకు సెలవులు ఇచ్చారు. కానీ నాలుగవ రోజు మంగళవారం పాఠశాల ఉన్న సమయంలో దాదాపు 15 మంది విద్యార్థులను వంట పనులకు వినియోగించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు ఎలాంటి పనులు చేయరాదని ఉన్న అందుకు భిన్నంగా అట్లూరులో విద్యార్థులతో వంట పనులు చేయించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.





**ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కాకి రుషి కేశవ..** విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చి విద్యార్థులకు విద్య దూరం కాగా దీనికి తోడు నాలుగో రోజు మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయ సమావేశం పేరుతో 15 మంది విద్యార్థులతో పాఠశాలకు 100మీటర్ల దూరంలో ఉన్న బాలుర వసతి గృహంలో విద్యార్థులతో వంట పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ను ప్రశ్నిస్తే వంట నీవు చేసి పెడతావా, నేను చేయాలా అని వెటకారంగా మాట్లాడారని ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఋషికేశవ పేర్కొన్నారు...

## నాణ్యతతో మధ్యాహ్న భోజనం తయారు చేయాలి

**తుగ్గలి సెప్టెంబర్ 17( టుడే పల్లె సాక్షి)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ను నాణ్యతతో తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారి రామ వెంకటేశ్వర్ల గౌడ్ తెలిపారు. మంగళవారము కేజీబీవీ, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తయారు చేసే నిర్వాహకులకు శిక్షణా తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులలో ఎంఈఓ రామా వెంకటేశ్వర్ల గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనమును ఎలా తయారు చేయాలనే విషయంపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కేజీబీవీ పాఠశాలలో 12 పాఠశాలల వారికి మూడు రోజులు ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాయ్స్ పాఠశాలలో 12 పాఠశాలల వారికి రెండు రోజులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వంట నిర్వాహకులు శిక్షణ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



### ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వేరుశనగ పంటలను

## పరిశీలించిన శ్రీమతి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 పల్లె సాక్షి** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గోనెగండ్ల మండలం వేముగోడు, హంద్రీకైర వాడి గ్రామాలలో పత్తి,వేరుశనగ, పంట పొలాలను పరిశీలించిన వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఎమ్మిగనూరు నియోజవర్గంలో దెబ్బతిన్న పంటలకు తక్షణమే అధికారులు పంట భీమ నమోదు చేసి, ప్రభుత్వం నష్ట పరిహారాన్ని రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట వాతావరణం పైన ఆధారపడి ఉంటుంది కాబట్టి వర్షాలు లేకపోయిన ,వర్షాలు ఎక్కువైనా,పంటలు దెబ్బతింటాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి కాబట్టి తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి తెలియజేశారు. వర్షానికి తడిసిన వేరుశనగ,పత్తి పంటలను మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఈ కార్యక్రమంలో బుట్టాశివనీలకంఠ,వేముగోడు కృష్ణారెడ్డి, అల్వాల ప్రమోద్ రెడ్డి,గోనెగండ్ల బందేనవాజ్, మురళినాయుడు,మన్సూర్,దొరబాబు,గోవిందు,కాశీ విశ్వనాథ్ రెడ్డి,రాముడు, రవికుమార్ రెడ్డి,మోహన్ రెడ్డి, పెద్దారెడ్డి, మహేశ్వరరెడ్డి ,గంగాధర్, పాండు రంగారెడ్డి, శ్రీరాంరెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, పులికొండ, లోకనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి,టీచర్ మునెప్ప, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,రంగారెడ్డి, జైపాల్ రెడ్డి,బాబులాల్, ఆయా గ్రామ నాయకులు,కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.





## వరద బాధితులకు అండగా నిలిచిన ఎమ్మిగనూరు మీడియా ప్రతినిధులు

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 17 పల్లె సాక్షి** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మిగనూరు నియోజకవర్గ నుంచి APWJF ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు సేకరించిన బియ్యం, నిత్యావసర సరుకులు, తదితర సామాగ్రితో కూడిన వాహనాలను ఎమ్మెల్యే "డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి" జెండా ఊపి ప్రారంభించారు. ఆపదలో ఉన్న సాటివారిని ఆదుకోవడం మన కనీస బాధ్యత అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వరదలతో సర్వస్వం కోల్పో యిన బాధితులకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో ఉపశమనాన్ని, ఊరటను కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ నోట్ మీడియా ప్రతినిధులు, కే యం డి ఫారుక్ సబీర్ మూర్తి మొదలగుకూటమి పార్టీల నాయకులు, బందే నవాజ్ నర్సింలు అమానుల్లా మొదలగుకార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించండి

**శ్రీ సత్య సాయి టుడే పల్లె సాక్షి సెప్టెంబర్ 17 :** మన పరిశరాలు శుభ్రంగ ఉంచుకోవాలీ, మన గ్రామాన్ని పరిసరాలను పచ్చగ చేయాలీ అన్నారు ఎంపిడిఓ సరస్వతీ,శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సర్పంచు గంగాదేవి అధ్యక్షతన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపట్టారు ఇంచార్జ్ ఎంపిడీఓ సరస్వతి,ఈ సందర్భంగ స్థానిక పంచాయితి కార్యాలయం నుండి గ్రామ పుర వీధుల్లో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు,ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు,అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లో మానవ హారంగ ఏర్పడి,విద్యార్థులతో, ఉపాధ్యాయులతో, నాయకులతో ప్రమాణం చేయించారు సరస్వతి,ఈ సందర్భంగ ఆమే మాట్లాడుతు స్వచ్ఛ భారత్ వారోత్సవాలలో భాగంగ ఈ కార్యక్రమం చేపట్టామని,గాంధి జయంతి వరకు ప్రతి రోజు ఓ కార్యక్రమం ఉంటుందన్నారు, అనంతరం హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రా మాట్లాడుతు మన పరిశరాలను శుభ్రంగ ఉంచుకోవాలని,చెత్త ఎక్కడ బడతే అక్కడ వేయకుండా





చూడాలని,మన గ్రామంను పచ్చగ ఉండేలా ప్రతీ ఒక్కరూ దోహద పడాలన్నారు, తమ వంతు కృషి చేయాలని పంచాయతీ కార్మికులకు సహకరించాలని ఇందులో భాగంగ ఇంచార్జ్ ఏంపిడీఓ, సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి, అధికారులు,నాయకులు స్థానిక పెద్దమ్మ గుడి వద్ద చెత్తను ఉడ్చారు,ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామాంజినేయులు, సోమందేపల్లి టౌన్ తేదేపా అద్యక్షుడు సూరి,దండోర నాయకులు సుర్యనారాయణ,మాజి ఎంపిటిసి కిష్టప్ప,ఆకుల రమన,డీలరు ఈడిగ శ్రీనివాసులు,తూముకుంట బాలు, పెద్దకోడిపల్లి మురళి,ప్రకాష్, జనసైనికులు శిరిషా, సరస్వతి, రమేష్ సచివాలయ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పంచాయితి కార్మికులు పాల్గోన్నారు..

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com